RNI:TS-28-0030298

తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 235 మంగళవారం, సెప్టెంబర్ 08, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## 'సర్' ప్రక్రియలో తెలంగాణలో
# కోటి ఓట్లను తీసేసే కుట్ర

### : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 7 :** 'సర్' పేరుతో వ్యతిరేక ఓట్లను తీసేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కోటి ఓట్లను తీసేసే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. గ్రామాల్లో ఉన్నవారి ఓట్లను తొలగిస్తున్నారని మండిప డ్డారు. రవీంద్రభారతిలో కామ్రేడ్ సారంపల్లి మ ల్లారెడ్డి సంస్మరణ సభను ఈరోజు (సోమవారం) నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి సీఎం పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తన నియోజకవర్గంలోనే 80వేల ఓట్లు తీసేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.బీజేపీ నేతలు బరితెగించి మాట్లా డుతు న్నారు..బిహార్, బెంగాల్ విధానాన్ని ఉపయో గిస్తామని.. బీజేపీ నేతలు బరితెగించి మాట్లా డుతు న్నారని సీఎం దుయ్యబట్టారు. 'సర్'కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఒక్కమాట కూడా ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ఈ ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి చెప్పారు.

## కేసీఆర్ పాదయాత్ర చేస్తే
# ప్రజలు నవ్వుతారు

### : మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 7 :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. ఈరోజు (సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, ఎల్‌నినో రెండు కారణాలతోనే నీళ్ల సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు.కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్..నీళ్ల విషయంలో కేసీఆర్‌కి నాలెడ్జ్ లేదని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్ అని హితవు పలికారు. అసభ్య వ్యాఖ్యల విషయంలో కేసీఆర్‌దే తప్పు అని చెప్పారు.

# కేసీఆర్ ఫాంహౌస్‌లోనే చేస్తారా

### : మంత్రి సీతక్క



**హైదరాబాద్, సెప్టెంబర్ 7:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు (సోమవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత బయటకు రారని.. ఎల్పీ మీటింగ్ కూడా ఫాంహౌస్‌లోనే చేస్తారా అంటూ ప్రశ్నించారు. రాజకీయ రాద్ధాంతం తప్ప బీజేపీ, బీఆర్ఎస్‌లకు సమస్యలు పట్టవా అని నిలదీశారు. చట్టాలు చేసే పవిత్ర దేవాలయం అసెంబ్లీ అని.. సమావేశాలకు రాకుండా బయట నిరసన ఎందుకని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. సభ ప్రారంభం కాగానే బీజేపీ నిరసన దేనికంటూ ఫైర్ అయ్యారు. చర్చిస్తామంటే నిరసన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షం తెలంగాణలో లేదన్నారు. ప్రతిపక్షాలకు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉందా అంటూ దుయ్యబట్టారు .బీజేపీ, బీఆర్ఎస్‌లు డ్రామా కంపెనీలుగా మారాయని మంత్రి విమర్శించారు. ఒకరు అసెంబ్లీ బయట, మరొకరు అసెంబ్లీ లోపల డ్రామా చేస్తున్నారని అన్నారు. వారికి కేవలం రచ్చ, రాజకీయం, ప్రచారం కావాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో నియమాలు పెట్టారని.. నియంతగా వ్యవహ రించారని వ్యాఖ్యానించారు. వారు పెట్టిన రూల్స్‌ను వారే తుంగలో తొక్కుతున్నారని మండిప డ్డారు. రాజకీయ డ్రామాలు బంద్ చేసి అసెంబ్లీకి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానించారు.

## ధర్మపురి ఉగ్రనరసింహ ఆలయ పునర్నిర్మాణ పనులకు
# భూమిపూజ చేసిన భట్టి విక్రమార్క



**జగిత్యాల, సెప్టెంబర్ 7 :** ధర్మపురి ఉగ్రనరసింహ ఆలయ పునర్నిర్మాణ పనులకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు (సోమవారం) భూమిపూజ చేశారు. రూ.10 కోట్ల పుష్కరాల నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఉగ్రనరసింహ స్వామివారిని మంత్రులు భట్టి విక్రమార్క, అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. ధర్మపురి క్షేత్రానికి ఎంతో మహత్యం ఉందని ఉద్ఘాటించారు.బాసర నుంచి భద్రాచలం వరకు... గోదావరి తీరంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తామని భట్టివిక్రమార్క వ్యాఖ్యానించారు. రానున్న గోదావరి పుష్కరాలను అత్యద్భుతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.. ఈ పుష్కరాల నిర్వహణకు చేశారు.

## కేటీఆర్ తలకు గాయం చిరిగిన హరీష్ షర్ట్
# అసెంబ్లీ వద్ద రణరంగం




**హైదరాబాద్, సెప్టెంబర్ 7:**తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం వద్ద పెద్ద ఎత్తున ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనను పూర్తి చేసుకున్న వేళ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సభలోకి వెళ్లకుండా వారిని ప్రధాన గేటు వద్దే నిలువరించారు. దీంతో అక్కడ భారీ స్థాయిలో తోపులాట చోటు చేసుకుంది. ఘర్షణ వాతావరణం నెలకొంది. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు గులాబీ దళం వ్యూహాత్మకంగా నల్ల టీషర్టులు ధరించి బయలుదేరింది. ఈ దుస్తులపై కాంగ్రెస్ సర్కారు వైఫ ల్యాలు, నెరవేరని ఆరు గ్యారంటీలపై విమర్శనాత్మక నినాదాలు రాసి ఉన్నాయి. అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. నల్ల చొక్కాలతో సభలోకి వెళ్లడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేస్తూ బీఆర్ఎస్ శాసనసభ్యులను గేటు వెలుపలే నిలిపివేశారు. పోలీసుల తీరుపై ఎమ్మెల్యేలు తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ గేట్ నంబర్ 1 వెలుపల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రోడ్డుపైనే బైఠాయించి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరే కంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ అకస్మాత్తు పరిణా మంతో లక్డీకాపూల్, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్, ఖైరతాబాద్ ప్రాం తాల్లో గంటల తరబడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వాహన దారులు కిలోమీటర్ల మేర స్తంభించిపోయిన ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడ్డారు.రోడ్డుపై బైఠాయించిన కేటీఆర్, హరీష్ రావు, ఇతర ఎమ్మెల్యేల ఆందోళనలను నిలువరించడానికి పోలీసులు చివరికి బలప్రయోగం చేయాల్సి వచ్చింది. నిరసన తెలుపుతున్న కేటీఆర్, హరీశ్ రావులతో పాటు ఎమ్మెల్యేలను బలవంతంగా లాక్కెళ్లి పోలీసు వాహనాల్లోకి ఎక్కించారు. వారిని సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ ప్రక్రియలో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట చోటు చేసుకుంది.

# అసెంబ్లీకి మమత ?
## ఉప ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్..!




**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్లో గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాలు వేగంగా మారిపోయాయి. అప్ప టివరకూ ఎంతో పటిష్టంగా కనిపించిన తృణ మూల్ కాంగ్రెస్ .. ఒక్క ఓటమితో పూర్తిగా చతికిలపడింది. దీనికి కారణం ఈ ఓటమి త ర్వాత టీఎంసీ నుంచి బీజేపీకి సాగిన భారీ ఫిరాయింపులే. ఎంపీలు, ఎమ్మెల్యేలు అన్న తేడా లేకుండా టీఎంసీని వీడటం ప్రారంభించారు. దీంతో సుదీర్ఘకాలం బెంగాల్ సీఎంగా కొనసాగిన మమతా బెనర్జీ ఇప్పుడు సొంత పార్టీ టీఎంసీని కాపాడుకోవడానికి శ్రమించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో మమతా బెనర్జీకి ఓ అద్భుతమైన అవకాశం లభిస్తోంది .బెంగాల్లోని నందిగ్రామ్, రెజీనగర్ స్థానాలకు వచ్చే నెల 6వ తేదీన ఉప ఎన్నికలు జరగబోతున్నాయి. వీటిలో నందిగ్రామ్ స్థానం సీఎం సువేందు అధికారి ఖాళీ చేసిందే. అలాగే గతంలో మమతా బెనర్జీ పలుమార్లు గెలిచిన నియోజకవర్గమే. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ లో మమతను ఓడించిన సువేందు అధికారి.. సంచలనం సృష్టించారు.

# డొనాల్డ్ ట్రంప్ మరో పోస్టు..
## ఆ రాష్ట్రం పేరునూ మార్చేస్తారా?



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలనానికి తెరతీశారు. యూఎస్ఏలోని న్యూమెక్సికో రాష్ట్రం పేరును న్యూ అమెరికాగా మార్చాలన్న ప్రతిపాదనకు అద్దం పట్టే ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ రాష్ట్రం పేరులోని మెక్సికో పదాన్ని కొట్టేసి అమెరికా పేరు రాసున్న మ్యాపును నెట్టింట పంచు కున్నారు. దీంతో, ఈ అంశం ప్రస్తుతం నెట్టింట ట్రెండింగ్‌లోకి వచ్చేసింది.ఇటీవల కాలంలో ట్రంప్ గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా పేరు మార్చిన విషయం తెలిసిందే. కెనడా సరిహద్దు వద్ద ఉన్న మరో సరస్సుకు కూడా లేక్ అమెరికా అని పేరు మార్చే ప్రయత్నం చేశారు. అంతకుముందు, హోర్ముజ్ జలసంధిని ట్రంప్ స్ట్రెయిట్‌గా పిలిస్తే బాగుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే యూఎస్‌లోని న్యూమెక్సికో రాష్ట్రం పేరు మార్పు అంశం సెటైరికల్‌గా తెరపైకి వచ్చింది. న్యూమెక్సికో పేరును న్యూ అమెరికాగా మార్చేస్తే పోలా అని ట్రంప్‌ను ట్యాగ్ చేస్తూ అనేక మంది కామెంట్ చేశారు. ఈ ట్రెండ్‌పై ట్రంప్ తాజాగా నెట్టింట స్పందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే
# లక్ష్యంగా పనిచేయాలి

### : సీఎం చంద్రబాబు




**అమరావతి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దన్నారు. కూటమిగా సఖ్యతగా ఉండాలని, పార్టీలోని నేతల మధ్య ఎలాంటి గ్యాప్‌లు ఉండకూడదని సూచించారు. మహిళా రిజర్వేషన్లలో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో సమర్థవంతమైన మహిళా నేతలను ముందుగానే గుర్తించాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా సమస్యలను పరిష్కరించామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత ఉందని, ఆ సానుకూలత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిఫలించాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధించడంపైనే తన ధ్యాస, ఆలోచన అంతా ఉందని స్పష్టం చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో 2024 ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పరిపాలనతో పాటు పార్టీకి కూడా ప్రతిరోజూ సమయం కేటాయిస్తున్నానని తెలిపారు.ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను పూర్తి చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని చంద్రబాబు తెలిపారు. టార్గెట్లు పెట్టుకుని పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గాల్లో స్పష్టమైన లక్ష్యాలతో సూచించారు.

# శంకుస్థాపనలకే పరిమితమైన పరిగి అభివృద్ధి

- ఎమ్మెల్యే వి మాటలు గణం పనులు శూన్యం..
- కొడంగల్ ఒక తీరు.. పరిగి మరొక తీరా..
- ఇప్పటికైనా ఎమ్మెల్యే మాటలు మానుకొని పనులు చేస్తే బాగుంటది..
- తెలంగాణ ఉద్యమకారులు బిజెపి నేత ముకుంద నాగేశ్వర్



**పరిగి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** స్థానిక ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకోవడం తప్ప పరిగిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు కేవలం మాటలు, శంకుస్థాపనలు, శిలాఫలకాలకే పరిమితమయ్యారే తప్ప, ఆచరణలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న స్వరాష్ట్రంలో, కాంగ్రెస్ పాలనలో పరిగి నియోజ కవర్గం పూర్తిగా వెనుకబడిందని తెలంగాణ ఉద్యమ నాయకులు, బీజేపీ నేత ముకుంద నాగేశ్వర్ పరిగి నియోజకవర్గ అభివృద్ధిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గంలో అభివృద్ధి జరగకపోవడానికి గల కారణాలను ఆయన స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీళ్లు పరిగికి రాలేదని, లక్నాపూర్ ప్రాజెక్ట్ పూడికతీత పనులు కూడా పూర్తి కాలేదని తెలిపారు. రైతు బజార్ పనులు ప్రారంభం కాలేదని, మోడల్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్ పనులు అసంపూర్ణంగా ఉన్నాయని చెప్పారు. పరిగి మున్సిపాలిటీ భవనం ఇప్పటికీ నిర్మించలేదన్నారు. కొడంగల్‌లో రూ. ఐదు వేల కోట్లతో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్న ప్రభుత్వం, పరిగిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, మహాత్మా జ్యోతిబాపూలే, మైనారిటీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించలేదని, పాలి టెక్నిక్, ఐటీఐ కళాశాలలను ఏర్పాటు చేయ లేదని విమర్శించారు. చౌడాపూర్, మహమ్మదాబాద్ మండలాలలో సమీకృత కార్యాలయ భవనాలు రాలేదని, అర్హత ఉన్నా కొత్త రెవెన్యూ డివిజన్, కంకల్, దిర్సంపల్లి-దాదాపూర్, మరికల్ మండలాలు ఏర్పాటు కాలేదని తెలిపారు. కుల్కచర్లలో వంద పడకల ఆసు పత్రి ఏర్పాటు కాలేదని అయన పేర్కొన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న హామీ నెరవేరలేదని, ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో ప్రజల భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు. ధరణి స్థానంలో భూభారతి పేరుతో రైతుల భూములను 22 ఏ లోకి చేర్చి ఇబ్బంది పెడుతున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయలేదని చెప్పారు. కొడంగల్‌లో వేల కోట్లతో పనులు చేస్తున్న ప్రభుత్వం, పరిగి, తాండూరు, వికారాబాద్ నియోజకవర్గాల్లో కనీసం రూ. 200 కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పరిగి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు.

భవిష్యత్తులో ప్రజలు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పరిగి విద్యార్థుల ఘన విజయం





**పరిగి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ )** వికారాబాద్ జిల్లా ?పరిగి కి చెందిన యాదవ్ బుడాకన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభతో మెరిశారు. కర్నూలు వేదికగా నిర్వహించిన ఓపెన్ నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో మాస్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఈ చిన్నారి కరాటే వీరులు అద్భుత ప్రదర్శన కనబరిచి, పలు బంగారు, రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకుని పరిగి పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. బంగారు పతకాల సాధించే విజేతలుగా నిలిచిన కీర్తిప్రియ, వీరేందర్, జయవర్ధన్, శ్లోక, వైష్ణవ్, రజత పతకాలు, రేవన్ష్, అర్చిత రెడ్డి, రుత్విక్, శ్లోకా, జయవర్ధన్, కాంస్య పతకాలు, వెంకటేష్, వైష్ణవ్, రేవన్ష్, ?విద్యార్థుల అద్భుత విజయంపై మాస్టర్ నరేష్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. క్రమశిక్షణ, నిరంతర సాధనతోనే జాతీయ స్థాయిలో ఈ స్థాయి పతకాలు సాధించడం సాధ్యమైందని కొనియాడారు. ?అలాగే సంస్థ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ శ్రీనాథ్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, పరిగి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యాదవ్ బుడాకన్ కరాటే క్లబ్ సభ్యులు, శిక్షకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఘన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా ఎన్. గణేష్ నాయక్ ఎన్నిక





**పరిగి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఖమ్మంలో సెప్టెంబర్ ఐదు, ఆరు తేదీలలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా నెన్నావత్ గణేష్ నాయక్ ఎన్నికయ్యారు. పరిగి మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామం మాణిక్య నాయక్ తండాకు చెందిన కిషన్ నాయక్, మాణిక్యమ్మ దంపతుల కుమారు డైన గణేష్ నాయక్, గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థి పరిషత్‌లో వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారు. గణేష్ నాయ క్ ప్రస్థానం: ?2021 - 2023: పల్లవి జూనియర్ కళాశాల ఏబీవీపీ అధ్యక్షుడిగా సేవలు. ?2024 - 2026: పరిగి నగర కార్యదర్శిగా బాధ్యతలు. విద్యార్థి సమస్యలపై చురుకైన స్పందన, సంఘ బలోపేతంలో క్రియాశీలక పాత్ర ఆధారంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవకాశం. ప్రస్తుత నియామకం: వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా పదోన్నతి. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఏ విద్యార్థికి సమస్య ఎదురైనా వారి తరఫున నిలబడి, పరిష్కారం లభించే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను ఏబీవీపీకి చేరువ చేసి, విద్యార్థుల హక్కుల సాధనకు ఉద్యమిస్తామని వెల్లడించారు. ఈ స్థాయికి చేరుకోవడానికి సహకరించిన పూర్వ కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, పట్టణ పెద్దలు, తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వికారాబాద్ జిల్లా విద్యార్థులు తమ సమస్యలను ఏబీవీపీ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ఎమ్మెల్యే నిర్లక్ష్యం మూడేళ్లయినా పూర్తి కాని రోడ్డు

- నిర్లక్ష్యం ఎందుకు కమిషన్ల కోసమా.. లేక ప్రజలపై కక్ష సాధింప
- కంకల్ - లాల్‌పహాడ్ రోడ్డు నిర్మించే ఉద్దేశం ఉందా లేదా
- పరిగి బిఆర్ఎస్ నాయకులు చింతలపల్లి పాండు



**పరిగి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఎమ్మెల్యే నిర్లక్ష్యం నిలిచిన కంకల్ రోడ్డు పనులు పనులు ప్రారంభించి మూడేళ్లు అవుతున్న.. రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి అసలు ఎమ్మెల్యే ఉన్నాడా లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఒకవేళ ఎమ్మెల్యే ఉంటే, ప్రజా సమస్యల పట్ల, ముఖ్యంగా రోడ్డు నిర్మాణంలో ఇంతటి తీవ్ర నిర్లక్ష్యం ఎందుకు ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. పూడూరు మండల ప్రజలు ఇక్కడి స్థానిక ఎమ్మెల్యేకు ఓట్లు వేయలేదా ఎన్నికల సమయంలో ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజలకు నరకయాతన మిగులుస్తారా అంటూ..పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు చింతలపల్లి పాండు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రత్యేక చొరవతో వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి నుండి కంకల్ మీదగా రంగారెడ్డి జిల్లా చౌదర్‌గూడ మండలం లాల్ పహాడ? వరకు రోడ్డు నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేయించడం జరిగిందని పాండు గుర్తు చేశారు. అయితే, అంతలోనే ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారినప్పటికీ, ఆ అభివృద్ధి పనులపై ప్రస్తుత పాలకుల వైఖరి మారలేదని మండిపడ్డారు. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన నిధులను తానే స్వయంగా తెచ్చానంటూ సిగ్గులేకుండా అబద్ధపు ప్రచారాలు చేసుకుంటూ అధికారంలోకి వచ్చారని, రాగానే రోడ్డు పనులు పూర్తి చేస్తామంటూ ఘనంగా ప్రారంభోత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు.కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని, లాల్ పహాడ్ నుండి కేవలం నాలుగు కిలోమీటర్లు మాత్రమే మ్యాకాడమ్ డ్యాంబర్ వేసి, మిగతా రోడ్డును పూర్తిగా అలాగే వదిలేశారని పాండు ధ్వజమెత్తారు. దీనివల్ల కంకర తేలిన రోడ్డుపై ప్రయాణించలేక ప్రజలు, వాహనదారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అధ్వాన్నమైన రోడ్డు కారణంగా ఇప్పటికే ఎంతోమంది అమాయక వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడి తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మరికొంతమంది తీవ్ర గాయాల పాలై, శాశ్వత అంగవైకల్యానికి గురై ఇళ్లను దాటి బయటకు రాలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ?కాంట్రాక్టర్ తన సొంత డబ్బులతో, కోట్ల రూపాయలు అప్పులు చేసి కొంతమేర పనులు పూర్తి చేస్తే, ఆ పనులకు సంబంధించిన మూడు టోకెన్ నెంబర్లు కూడా వచ్చాయని పాండు స్పష్టం చేశారు. అన్ని అనుమతులు, టోకెన్లు వచ్చినప్పటికీ నిధులు విడుదల చేయడంలో ఎమ్మెల్యే ఎందుకు మోకాలడ్డుతున్నారని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఇది కాంట్రాక్టర్ల నుండి వచ్చే కమిషన్ల కోసం చేస్తున్న జాప్యమా లేక పూడూరు మండల ప్రజలపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చేస్తున్న నిర్లక్ష్యమా అని సూటిగా నిలదీశారు.స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా కళ్ళు తెరిచి, నియోజకవర్గంలో తాను ఉన్నానని నిరూపించుకోవాలని పాండు డిమాండ్ చేశారు. వెంటనే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, రోడ్డుకు సరిపడా నిధులను తక్షణమే విడుదల చేయించాలని కోరారు. తుర్క ఎనికే పల్లి నుండి కంకల్ వరకు నిలిచిపోయిన రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేయాలని, లేనియెడల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# రైతుల సేవే లక్ష్యంగా రైతు విశ్రాంతి భవనం నిర్మిస్తాం



- వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్

**వికారాబాద్, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ )** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ మూడవ సమావేశం తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించ బడింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మల్లేశం మరియు డైరెక్టర్లు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అతి త్వరలోనే సభాపతి చేతుల మీదుగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని, రైతన్నలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. రైతులు ధాన్యం అమ్మిన తరువాత వివిధ కారణాల వల్ల సొంత ఊర్లకు వెళ్లడంలో ఆలస్యమైనా, లేదా తూకంలో జాప్యం జరిగినా రైతులు బస చేయడానికి వీలుగా "రైతు విశ్రాంతి భవనం" నిర్మించాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా రక్షణ గోడలు నిర్మించాలని, రైతులు కూర్చోవడానికి వీలుగా మార్కెట్ యార్డులో బెంచీలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమావేశం ముగిసిన అనంతరం పాలకవర్గ సభ్యులు రైతన్నలతో కలిసి మార్కెట్ యార్డులో ఉచిత భోజన కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనం చేశారు.

మార్కెట్లో రైతన్నలకు ఉచిత భోజనం ఏర్పాటు చేయడం పట్ల రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సభ్యులను అభినందించారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లు విజయేందర్ రెడ్డి, ప్రభాకర్, పాండురంగారెడ్డి, రంగారెడ్డి, రమేష్ నాయక్, రాజు నాయక్, పాండు రెడ్డి, మిర్యానం సురేష్, నాగిరెడ్డి, బీమయ్య, వట్టం నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

- బీజేపీ నేతల దీక్షకు మద్దతుగా వెళ్తున్న సర్పంచ్ బోయ అశోక్ హౌస్ అరెస్ట్
- విద్యార్థులకు బకాయిలు చెల్లించేంతవరకు పోరాటం ఆగదు.
- కొందుర్గు మండల బీజేపీ నాయకుల డిమాండ్





**కొందుర్గు, సెప్టెంబర్ ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు రూ. 1,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ నేత రామచంద్రరావు చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన పర్వతాపూర్ గ్రామ సర్పంచ్, బీజేపీ యువ నాయకుడు బోయ అశోక్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ ముందస్తు అరెస్టును బీజేపీ నాయ కులు తీవ్రంగా ఖండించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతో మంది విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అత్యంత కీలకమని నాయకులు పేర్కొన్నారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎలాంటి ఆలస్యం లేకుండా బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ?ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న శాంతియుత దీక్షకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న సర్పంచ్‌ను హౌస్ అరెస్ట్ చేయడం సరికాదని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలని హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీజేపీ నాయ కులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ అశోక్, మాజీ ఎంపీటీసీ, మాజీ మండలాధ్యక్షుడు కొమరబండ శ్రీశైలం, వార్డు మెంబర్ మరాటి సురేష్, పెరుమల శ్రీకాంత్, సున్నాల శివ శంకర్ తదితరులను పోలీసులు అడ్డు కున్నారు.

# మా మహిళా నాయకురాళ్లపై దాడి వెనుకున్నది రేవంత్ రెడ్డే కేటీఆర్

ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వెళ్లాం. చట్టసభల్లో చర్చలు జరగాలి లేదా నిరసనలు తెలపాలి. రాహుల్ గాంధీ తరహానే మేం కూడా సభలో నిరసన తెలపాలి.. ముఖ్యమంత్రి మాట్లాడినట్టు మేమేం అనలేదు.. నికృష్టమైన భాషలో మాట్లాడలేదు. అన్‌పార్లమెంటరీ పదాలు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 100 రోజులన్నారు.. 1000 రోజుల మీ నిష్ఫల పరిపాలన.. ఏంటీ ఎందుకు హామీలు అమలు చేయలేదని ప్రశ్నిస్తూ ఇవాళ శాసనసభలో అడుగుపెట్టేందుకు మేమంతా ముందుకు పోయినం. ఆశ్చర్యకరమైన విషయమేమంటే మా అక్కలు ముగ్గురు శాసనసభ్యురాళ్లు, సీనియర్ నాయకులు గతంలో మంత్రులుగా పనిచేసినవాళ్లు.. జిల్లా పరిషత్ చైర్మన్‌గా కూడా కోవ లక్ష్మి పనిచేశారు. సహాయ మంత్రి స్థాయిలో పనిచేశారు.. అపారమైన అనుభవం, అపారమైన సామాజిక స్పృహ, రాజకీయంలో ఎత్తుపల్లాలు, జీవితంలో ఎత్తుపల్లాలు ఎన్నో చూసిన అనుభవజ్ఞులు వాళ్లు.. వాళ్ల నిజానికి సబితా ఇంద్రారెడ్డి,శత్రువులుగా గుర్తిస్తారు..

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దౌర్జన్యం
# దుర్మార్గమైన చర్య

■ రాహుల్ గాంధీకి ఒక నీతి, బీఆర్ఎస్ నాయకులకు మరోకటా..
■ ప్రభుత్వంపై దోమ మండల మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం తీవ్ర ఆరోపణలు



దోమ, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం వద్ద ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై, ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత దుర్మార్గమని, ఇది ప్రజాస్వామ్యంలోనే ఒక చీకటి రోజని దోమ మండల మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రజల తరఫున గొంతు వినిపిస్తున్న ప్రతిపక్ష నాయకులపై ప్రభుత్వం పోలీసులను అడ్డంపెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా వారిపై చేయి చేసుకోవడం, దురుసుగా ప్రవర్తించడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ?తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం వద్ద ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించడం హేయమైన చర్య అని మల్లేశం పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలని కనీస మర్యాద కూడా ఇవ్వకుండా వారి పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు పై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర మాజీ హోం మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించే క్రమంలో జుట్టు పట్టుకుని లాగడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మరోవైపు, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని, ఆమెను అవమానించేలా ప్రవర్తించడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులకో నీతి, బీఆర్ఎస్ నాయకులకు మరొక నీతా అంటూ మల్లేశం సూటిగా ప్రశ్నించారు. మీ నాయకుడు రాహుల్ గాంధీ నల్ల టీ షర్టు వేసుకొని పార్లమెంటుకు పోలేదా అని నిలదీస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఒక న్యాయం, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మరొక న్యాయమా అని నిప్పులు చెరిగారు. పోలీసుల ఈ అమానుష ప్రవర్తనతో మహిళా ఎమ్మెల్యేలు తీవ్ర మనస్తాపానికి గురై, అసెంబ్లీ ముందే కంటతడి పెట్టుకోవడం అందరినీ కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై గొంతు విప్పే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులతో దాడి చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు నాలుగు వందల ఇరవై హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మల్లేశం విమర్శించారు. ఈ వైఫల్యాలపై ప్రజల తరఫున నిలదీస్తున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల ఇంత క్రూరంగా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిని అణచివేయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ సాగుతున్న ఈ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. మహిళా నాయకులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే స్వయంగా వారిపై దాడులకు పాల్పడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై, వారికి ఆదేశాలు ఇచ్చిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళా లోకం ఈ దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించవని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల సాధన కోసం బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం చేస్తుందని మల్లేశం తేల్చిచెప్పారు.

## రాజ్యాంగ నిర్మాతనే అవమానిస్తారా



■ దేశాన్ని శాసించే చట్టాలు రాసిన మహనీయుడిపై విమర్శలా..
■ అమర ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాల్సిందే..
■ అంబెడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు..
■ కుల్కచర్ల మండల దళిత, బహుజన సంఘాల నాయకులు

పరిగి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర ప్రసాద్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కులకచర్ల మండల కేంద్రంలో దళిత, ఎమ్మార్పీఎస్, బహుజన సంఘాల బహుజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."అంబేద్కర్ బ్రతికి ఉంటే నేనే చంపేసేవాడిని" అంటూ మతోన్మాది అమర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రపంచ మేధావిని అవమానించేలా మాట్లాడిన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేస్తూ, స్థానిక పోలీ స్ స్టేషన్‌లో నిందితుడిపై ఫిర్యాదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే పెద్ద ఎత్తున రాస్తారోకోలు నిర్వహించి తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.?ఈ నిరసన కార్యక్రమంలో దళిత సంఘాల అధ్యక్షులు గౌరవ కర్రె భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గుండుమల నర్సింలు, మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి కొమ్ము శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్లు తుప్పలి వెంకటేశం, బృంగి హరికృష్ణ పాల్గొన్నారు. ?వీరితో పాటు మాజీ కోశాధికారి శివాని చుక్కయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, మాజీ సర్పంచులు జోగు వెంకటయ్య, శ్రీనివాస్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు గజ్జి లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు, మడిగే కాడి బుగ్గయ్య, దళిత సంఘం గ్రామ కార్యదర్శి శివాని వెంకటయ్య, గాదె మహిపాల్, నాగని ఎల్లయ్య, శివాని ఎల్లయ్య, జెట్టిగాళ్ల వెంకటయ్య, నాగని బిచ్చయ్య, గజ్జి వెంకటయ్య, దగ్గుల సురేష్, దుల్ల కాడి మొగులయ్య, పోతగాళ్ల కృష్ణ, పోతగాళ్ల చిన్న గోపాల్, మేకుల యాదయ్య, శివాని శ్రీనివాస్, సాలెటి చిన్నయ్య, చెల్లాపూర్ జంగయ్య, శివాని సురేష్, దొమ్మ వెంకట్, బొవని రాహుల్, దొమ్మ రమేష్, సాలెటి వెంకటయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

## ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా
## భారీ బైక్ ర్యాలీ



■ వెయ్యి రోజుల పాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్
■ మోసపూరిత హామీలపై ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

పరిగి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) ఆరు గ్యారెంటీల పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి అధికార పీఠాన్ని అధిష్టించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుకు నిరసనగా సోమవారం పరిగి బీఆర్ఎస్ నాయకులు భారీ బైక్ ర్యాలీతో ఎంపీడీవో కార్యాలయం వరకు వెళ్లి పరిగి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అబద్ధాలు చెబుతూ అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని, పాలనలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి. ఎన్నికల సమయంలో ఆకాశమే హద్దుగా హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ నైజంగా మారిందని మండపడ్డాయి. ఆరు గ్యారెంటీల పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి అధికార పీఠాన్ని అధిష్టించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, నేడు ఆ హామీల అమలును పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు.రైతులకు ఇస్తామన్న రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, పెట్టుబడి సాయం కింద ఇవ్వాల్సిన రైతు భరోసాను ఎగ్గొట్టి అన్నదాతలను రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, జాబ్ కాలెండర్ల పేరిట యువతను మోసగించి వారి భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని తీవ్రంగా ఆరోపించారు. మహిళలకు ఉచిత ప్రయాణం మినహా, ఆర్థిక భరోసా కల్పించే తులం బంగారం మరియు ఇతర ప్రధాన హామీలను పూర్తిగా విస్మరించారని మండపడ్డారు. ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, కేవలం మాటల గారడీతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పరిగి మండల పట్టణ బీఆర్ఎస్ నాయకులు, వికారాబాద్ జిల్లా పరిగి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు, సర్పంచులు కౌన్సిలర్లు, మాజీ జెడ్పి టిసి, ఎంపీపీ, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్

■ పరిగిలో అభివృద్ధి శూన్యం.. మాటలు ఘనం..
■ రైతులు, యువతను నిండా ముంచిన రేవంత్
■ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడతాం
పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పూడూర్, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, ఆ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మరియు వైఫల్యాలను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తో పాటు వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మెతుకు ఆనంద్ పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మన్నెగూడ నుండి పోడూరు మండల కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ నాయకులు, నేడు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం మాటల గారడీతో కాలం వెల్లదీస్తున్నారే తప్ప, రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు, నాలుగు వందల ఇరవై హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతి వర్గాన్ని మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ?అలాగే స్థానిక పరిగి ఎమ్మెల్యే తీరుపై కూడా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల వేళ గొప్పలు చెప్పిన పరిగి ఎమ్మెల్యే, గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను గాలికొదిలేశారని మండిపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కార్యకర్తలను ఇబ్బంది పెడుతూ అరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే అణచివేయాలని చూస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.



**వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు మిగిలింది గుండుసున్నానే**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తీవ్రంగా విమర్శించారు. పూడూర్‌లో జరిగిన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం సందర్భంగా ఆయన కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగుతోందని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, వందలాది హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పెద్దలు, నేడు ప్రజల సమస్యలను గాలికొదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎరువులు, విత్తనాలు అందక, రుణమాఫీ పూర్తిస్థాయిలో కాక అల్లాడిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డెక్కితే లాఠీలతో అణచివేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరిస్తే, నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి నెట్టబడిందని విమర్శించారు. ప్రజల సంక్షే మాన్ని విస్మరిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజా సమస్యలపై ప్రతి గడప కూ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగ డతామని హెచ్చరించారు. అధికార మదంతో విర్రవీ గుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మె ల్యే మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు భారీ గా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల అరెస్టులు అప్రజాస్వామికం
## నాగేందర్ రెడ్డి కాసర్ల



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి కాసర్ల తీవ్రంగా ఖండించారు.

ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను సభలోకి వెళ్లకముందే అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆయన అన్నారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం పోలీసు బలంతో ప్రతిపక్ష గొంతును అణచివేయడం సరికాదని మండిపడ్డారు. గతంలో రాహుల్ గాంధీ నల్ల దుస్తులతో పార్లమెంట్‌లో నిరసన తెలిపినప్పుడు అభ్యంతరం చెప్పని కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు అదే విధంగా నిరసన వ్యక్తం చేస్తే అరెస్టులు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమ ర్శించారు.ముఖ్యంగా మహిళా ప్రజాప్రతిని ధుల పట్ల పోలీసుల వ్యవహారశైలి తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. ప్రజాస్వా మ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయకుండా, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో స్వేచ్ఛగా చర్చించేందుకు ప్రభుత్వం డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్టగా మారిన ముందస్తు అరెస్టులు

■ చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చూసి భయపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
■ అర్ధరాత్రి పూట ఇళ్లలోకి చొరబడి నాయకుల నిర్బంధం




పూడూర్, సెప్టెంబర్ 8 ( తెలంగాణ డైలి న్యూస్ ) : ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకేనా ఈ అరెస్టులు అనే తీవ్రమైన ప్రశ్న ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యల పైన నిలదీస్తున్నందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ నాయకులను ఇలా అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని నాయకులు మండిపడుతున్నారు.ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఖబర్దార్ రేవంత్ రెడ్డి నీకు రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇది పూర్తిగా ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట అని వారు అభివర్ణించారు.ప్రజల పక్షాన గళం విప్పేందుకు బీజేపీ పిలుపునిచ్చిన ప్రతిష్టాత్మక చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చూసి ఈ ప్రభుత్వం బెంబేలెత్తుతోందని వారు విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి సిద్ధమవుతున్న వికారాబాద్ జిల్లా బీజేపీ శ్రేణులను, ముఖ్య నాయకులను అర్ధరాత్రి నుండి పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం, హౌస్ అరెస్టులు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ?పోలీస్ బలగాలతో ఉద్యమాలను ఎప్పటికీ ఆపలేరని, ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. పోలీసులు వెంటనే అరెస్టు చేసిన వికారాబాద్ జిల్లా బీజేపీ నాయకులను, కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పూడూర్ మండల నాయకులు, జిల్లా ఐటీ ఇన్‌చార్జ్ రవీందర్, మన్ కీ బాత్ జిల్లా కో కన్వీనర్ కన్నయ్య రాజు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తమైంది. అక్రమ అరెస్టులపై రవీంద్ర, రాజు స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే అక్రమ అరెస్టులతో భయపెట్టాలని చూస్తున్నారని వారు విమర్శించారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా ప్రజల పక్షాన తాము చేసే పోరాటం ఆగదని, అక్రమంగా అరెస్టు చేసిన నాయకులందరినీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

పోలీసుల తీరుపై స్థానిక బీజేపీ కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి అణచివేత చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

# దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 7:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. చీకటి మిత్రులను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని.. నిర్ణయాలు జరిగిన తర్వాత చర్చలు జరగవని స్పష్టం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ లేవనెత్తిన అంశాలపైనా చర్చ జరుగుతుందన్నారు. స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడే స్పీకర్‌ను అవమానించారని మండిపడ్డారు. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. ఇంతకంటే చర్చకు ప్రాధాన్యమున్న అంశం ఇంకేముంటుందని సీఎం అడిగారు. ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయంగా చెప్పుకొచ్చారు. సభాపతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ వేసిన అపవాదు, దుర్మార్గాలను బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు చీకటి రోజని అన్నారు. ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని తెలిపారు.



దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారని ఆరోపించారు. సభ్య సమాజం సహించలేని భాష మాట్లాడారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు, గిరిజనులే కాదు.. సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది అని ముఖ్యమంత్రి అన్నారు. ఇవాళ తెలంగాణ ఆత్మగౌరవానికే గాయమైందని.. స్పీకర్‌పై అత్యంత అసభ్యకరంగా మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళిత వ్యక్తిని సీఎం చేస్తానని, దళితులకు 3 ఎకరాలు ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసిన ఘనత కేసీఆర్‌ది అంటూ వ్యాఖ్యానించారు. సభాపతిని దూషించడం అందరికీ అవమానకరమన్నారు. స్పీకర్ పై అభ్యంతరకరంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును సమర్థించాలని బీజేపీ చూస్తోందా అని ప్రశ్నించారు. అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయమిది అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని సూచించారు. దళిత వ్యక్తిని ప్రతిపక్ష నేతగా చూడలేక పోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక ఆలోచనను సరిదిద్దకపోతే భవిష్యత్ తరాలు ఈ సభను క్షమించవన్నారు. ఈ రకమైన అవమానం ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశానికి సంబంధించి కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. స్పీకర్ చైర్‌ను అభ్యంతరకర భాష మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలన్నారు. లేకపోతే బర్తరఫ్ చేయాలన్నారు. తాము ఏం మాట్లాడినా వెనుక కేసీఆర్ ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆందోళనలతో వాయిదా పడిన తెలంగాణ శాసనసభ తిరిగి మొదలైంది. ఈ సందర్భంగా స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దుర్భాషలాడారని మండిపడ్డారు. తాతా మధు వ్యాఖ్యలపై అందరం మనస్తాపం చెందామని.. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందే అని తెలిపారు. స్పీకర్ వ్యవస్థ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ చైర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదని.. స్పీకర్‌ను దూషించడం దుర్మార్గమని మండిపడ్డారు. స్పీకర్‌ను అవమానించడంపై బీజేపీ వైఖరి చెప్పాలని.. ఆయనకు జరిగిన అవమానంపై ఆ పార్టీ మాట్లాడాలని డిమాండ్ చేశారు.

# స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 7:** శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా అవమానించారంటూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్థానానికి కనీస గౌరవం ఇవ్వకుండా 'ఎవడ్రా', 'స్పీకర్ గాడు' అంటూ ఏకవచనంతో సంబోధించడమే కాకుండా, 'అధికారం ఇచ్చిన వాడు ఎవడ్రా' అంటూ తీవ్ర అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం బీఆర్ఎస్ నేతల అహంకారానికి, దళిత వ్యతిరేక మనస్తత్వానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు అత్యంత తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అసభ్యకర పదజాలంతో దూషించిన తాతా మధును తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీఎంను కోరారు. మరోవైపు ఈ ఘటనపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌ను అవమానించిన సదరు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మహాభారతం చూపెట్టిండు



**హైదరాబాద్ :** రాహుల్ గాంధీ అదానీ, నరేంద్రమోదీ ఫొటోలు వేసుకుంటే తప్పు లేనిది.. మేము కాంగ్రెస్ హామీల గురించి నల్లచొక్కా వేసుకుంటే తప్పయిందా..? అని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసుల దౌర్జన్యాన్ని మన్నె క్రిశాంక్ తీవ్రంగా ఖండించారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో అదానీ టీ షర్ట్ వేసుకుని పోయిన్రు కదా.. హరీశ్ రావు ఏడు సార్లు ఎమ్మెల్యే.. ఇప్పటివరకు ఓడిపోయింది లేదు.. బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఆయనను మీరు కింద పడేస్తరు.రేవంత్ రెడ్డి అయినా ఎన్నికల్లో ఓడిపోవచ్చు కానీ సబితా ఇంద్రారెడ్డి ఏనాడు కూడా ఓడిపోలేదు. వారి జుట్టు పీకుతరు..పోలీసులు జుట్టు లాగడం చూశాం.. రాష్ట్రంలో ఉన్న మహిళలు చూస్తున్నరు.. ఇందిరమ్మ పేరు పెట్టి సిగ్గు తీస్తున్నవ్ కదా రేవంత్ రెడ్డి.. ఇందిరమ్మ బ్రేక్ ఫాస్ట్ అంటవ్..అది బంద్ ఉంటది.. ఇందిరమ్మ చీరటలంటవ్..అవి పంపిణీ ఉండదు.. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఎమ్మెల్యేల జుట్టు లాగుతరా..? సునితమ్మ చీర లాగుతరా..? అని ప్రశ్నించారు. ఇవాళ పుస్తకాల్లో చదివిన మహాభారతం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చూపెట్టిండు. కౌరవులందరు కలిసి అక్కడ మహిళలను అవమానపరిచారు. కౌరవ కాంగ్రెస్ అందరూ అక్కడ మహిళలను అవమానపరిచారన్నారు.

# అసెంబ్లీలో రచ్చ బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

**హైదరాబాద్, సెప్టెంబర్ 7:** 22-ఏపై చర్చకు బీజేపీప సభ్యుల పట్టు భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు బీఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కయిం దన్న కోమటిరెడ్డి తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభలో బీజేపీ సభ్యుల గందరగోళంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించగానే, బీజేపీ ఎమ్మెల్యేలు 22-ఏ నిషిద్ధ భూముల అంశంపై తక్షణమే చర్చ చేపట్టాలని పట్టుబడుతూ ప్లకార్డులతో సభాప్రాంగణంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ కల్పించుకుని... బీఏసీ సమావేశంలో చర్చించి 22-ఏపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు తగ్గలేదు. భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిం చాలంటూ బీజేపీ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు.మరోవైపు, బీజేపీ సభ్యుల తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సభలో ఏ అంశంపైనైనా సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే కావాలి" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. లక్ష



కోట్ల మేర భారీ అవినీతి జరిగిందని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌తో ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే లోపాయికారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బీజేపీ అడ్డుపడు తోందని సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలే అడ్డుపడుతున్నారని కోమ టిరెడ్డి మండిపడ్డారు.మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభకు బీజేపీ సభ్యులు సహకరించాలని విన్నవించారు. ప్రొసీజర్ ప్రకారం సభ నడవాలని అన్నారు. 22-ఏపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# అసెంబ్లీ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే - మహిళలు అని చూడకుండా దారుణంగా ప్రవర్తించారు:

**హైదరాబాద్ :** అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలకు అవమానం జరిగిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఇది ఆడ బిడ్డల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆమె పేర్కొన్నారు. అసెంబ్లీ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే అని ఇదో దుశ్శాసన పర్వంగా భావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అని చూడకుండా దారుణంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలోనికి వెళ్లే సందర్భంలో పోలీసులకు బీఆర్ఎస్ నేతలకు మధ్య జరిగిన తోపులాట ఆమె చీరను లాగారని సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు.సీఎం బాధ్యత వహించాలి : తనకు బయటకు చెప్పుకోలేని అవమానం జరిగిందని, సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు



చెప్పాలని సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమాధానం చెప్పలేక తమను అడ్డుకుంటుందని అన్నారు. సీఎం ఆదేశాలతోనే ఇలా జరిగిందని అనుకుంటున్నామని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనకు సీఎం బాధ్యత వహించాలని, తమకే కాదు రాష్ట్ర మహిళలందరికీ సీఎం క్షమాపణలు చెప్పాలని స్పష్టం చేశారు.అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లకుండానే : ఈరోజు అసెంబ్లీ వద్ద జరిగిన సంఘటన హేయమైనదని సబిత ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఎమ్మెల్యేలు ధరించిన నల్ల టీషర్టులపై ఏముందో అర్థం కావట్లేదని ఆమె అన్నారు. టీషర్టుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వ్యాఖ్యలు ఉంటే అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లకుండానే అడ్డుకున్నారని చెప్పారు. శాసనసభ చరిత్రలోనే ఇలాంటి ఘటన ఎన్నడూ చూడలేదని అన్నారు. మహిళలంటే సీఎంకు గౌరవం లేదని ఆరోపించారు.పోలీసులు రాజ్యం నడుస్తోందా? : బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతులు నొక్కాలని సీఎం ఆదేశం ఇచ్చారా? అని సబిత ప్రశ్నించారు. సునీతా లక్ష్మారెడ్డి చీర లాగేశారని, ఇది తమకు జరిగిన అవమానంగా భావించట్లేదని రాష్ట్ర మహిళలకు జరిగిన అవమానంగా చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తోందా? అని ధ్వజమెత్తారు. మహిళల చీర, జుట్టు పట్టుకుని లాగడం ఏంటి? ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చిన మహిళా సభ్యులుకే రక్షణ లేకపోతే రాష్ట్ర మహిళలకు భద్రత ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవద్దు..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవద్దని రాష్ట్ర డీజీపీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ విచారించిన హైకోర్టు ఈ అంశంపై పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశిస్తూ,




కేసును రెండు వారాలకు వాయిదా వేసింది.కాగా, సోమవారం కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యాన్ని నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య తోపులాట జరిగింది. మహళా ఎమ్మెల్యేలు అని చూడా కూండా జుట్టు పట్టి, చీరలాగి అమానవీయంగా ప్రర్తించారు. పోలీసుల తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి.

# దిలాబాద్‌లో మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు

**ఆదిలాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టుల ను నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని నిర్మల్, ఆదిలాబాద్ రహదారిపై మాజీ మంత్రి జోగు రామన్నఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అరెస్టు చేయడానికి ప్రయత్నం చేయగా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుందమాజీ మంత్రిని అరెస్టు చేసిన పోలీసులు వాహనంలో



తరలిస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు వాహనానికి అడ్డుగా నిలిచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను పక్కకు జరిపి వాహనాన్ని ముందుకు తీసుకుపోతుండగా మరో పలుమార్లు అడ్డుకున్నారు.మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతుంటే వారిపై దౌర్జన్యం చేయ డం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేం తవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయని వెల్లడించారు.

# అసలు రాష్ట్రంలో 22ఏ సమస్య ఎందుకొచ్చింది అధికారులను ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మం త్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు భూ సంబంధిత సమస్యలపై సీఎం ఆరా తీసినట్లు సమాచారం. ఈ సందర్భంగా నిషేధిత జాబితా అంశంపైనా ఆయన అధికారులను పలు ప్రశ్న లు అడిగినట్లు తెలిసింది."గతంలో ఎప్పుడూ ఈ సమస్య లేదు కదా? 22ఏ సమస్య ఎందుకొచ్చింది? వివాదంగా మారడానికి అసలు కారణాలు ఏంటి? అని సీఎం అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేశ్? కుమార్ వివరాలు తెలియజేసినట్లు తెలిసింది. 22ఏ సమస్యలు ఎప్పటి నుంచో ఉన్నాయని పేర్కొన్నారు. నిషేధిత భూముల జాబితాను అప్‌డేట్ చేయాలంటూ హైకోర్టు



ఇచ్చిన ఆదేశాల మేరకే గతేడాది చివర్లో జిల్లా కలెక్టర్లు సంతకాలు చేసిన ప్రతులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారని సీఎంకు వివరించారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉత్పన్నమయ్యాయి? ఏ మేరకు పరిష్కరించామనే వివరాలను కూడా ఆయన సీఎంకు చెప్పారు. హైదరాబాద్ పరిసర జిల్లాల్లోనే సమస్య ఎక్కువగా కనిపించిందని, వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిష్కరించినట్లు వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ భూ సమస్యల పరిష్కారంపై ఎక్కువగా దృష్టి సారించాలంటూ సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పలువురు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.మంత్రి పొంగులేటి సమీక్ష : నిషేధిత భూముల జాబితా అంశం అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు రానున్న నేపథ్యంలో దీనిపై ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ భూముల సమగ్ర వివరాలను ఈ వేదికగా ప్రజలకు వెల్లడించేందుకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇప్పటికే సిద్ధం అయ్యారు. హైకోర్టు ఆదేశాలతో 2025 చివర్లో జాబితాలను రిజిస్ట్రేషన్ల శాఖ ఆన్‌లైన్ చేసింది. ఈ క్రమంలో కొన్ని ప్రైవేట్ ఆస్తులు ప్రతిపక్షాలు గట్టిగా ప్రశ్నిస్తూ వస్తున్నాయి. పాత జాబితాలో ఏ వివరాలు ఉన్నాయి? కొత్తగా అప్‌లోడ్ చేసిన జాబితాలో ఉన్న వివరాలు ఏంటనేది శాసనసభలో మంత్రి పొంగులేటి వివరించనున్నట్లు సమాచారం. ఈ అంశాలపై మంత్రి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమావేశం నిర్వహించారు. 22ఏ జాబితాను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత ఈ ఆస్తులు 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నాయంటూ పలుచోట్ల భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్లు తిరస్కరించారు. ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఇలాంటివి వెలుగు చూశాయి. బాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా 980 వరకు వచ్చాయి. వీటి పరిష్కారానికి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల సెక్రటరీలతో ప్రభుత్వం హై లెవల్ కమిటీని నియమించింది. ఈ క్రమంలో శాసనసభలో విపక్షాల నుంచి వచ్చే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు రెవెన్యూ శాఖ పూర్తిగా సన్నద్ధం అయ్యింది. సభ్యులు 22ఏ సంబంధిత ప్రశ్నలు వేస్తే వాటికి సరైన జవాబు అందించే విధంగా జిల్లాల పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్నారు.

# సెంచరీకి చేరువలో సిరాజ్ మియా..! బుడ్డోడి దెబ్బకు మైండ్ దొబ్బినట్టు ఉందిగా..




చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఆదివారం దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ మ్యాచ్ ప్రారంభమైంది. దేశవాళీ క్రికెట్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నీ విజేతగా నిలిచేందుకు ఈస్ట్ జోన్, సౌత్ జోన్ జట్లు పోటీ పడుతున్నాయి. వీరిలో ఎవరు విజేతగా నిలుస్తారో చూడాలి. ప్రస్తుతానికి అయితే తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. తొలి రోజు 79 ఓవర్ల ఆట జరగ్గా.. ఈస్ట్ జోన్ 4 వికెట్లు కోల్పోయి 385 పరుగులు చేసి భారీ స్కోరు దిశగా వెళ్తోంది. ఆ జట్టు కెప్టెన్ ఇషాన్ కిషన్ సెంచరీతో కదంతొక్కి మరింత పెద్ద స్కోరు సాధించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. ప్రస్తుతం 111 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. అతనితో పాటు కుమార్ కుషాగ్రా 63 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. అంతకుముందు ఓపెనర్ ఈశ్వర్ అభిమన్యు 72, వైభవ్ సూర్యవంశీ 44, శిఖర్ మోహన్ 85 పరుగులతో రాణించారు. సుదీప్ కుమార్ 6 పరుగులు చేసి విఫలమయ్యాడు.ఈస్ట్ జోన్ పరిస్థితి ఇలా ఉంటే.. మన సౌత్ జోన్ పరిస్థితి భిన్నంగా ఉంది. బౌలర్లు చాలావరకు తేలిపోయారు. ముఖ్యంగా మన హైదరాబాదీ కుర్రాడు, డీఎస్పీ సాబ్ మొహమ్మద్ సిరాజ్ తీవ్రంగా నిరాశపరిచాడు. ఫైనల్ మ్యాచ్ కోసం ప్రత్యేకంగా స్క్వాడ్‌లోకి వచ్చిన సిరాజ్ మియా తొలి రోజు 14 ఓవర్లు బౌలింగ్ చేసినా ఒక్కటంటే ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందని తెలిసినా.. వరల్డ్ క్లాస్ బౌలర్ ఇలా దేశవాళీ క్రికెట్‌లో వికెట్ లేకుండా ఒక రోజంతా ఉండటం మాత్రం అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పైగా టెస్టు క్రికెట్ స్పెషలిస్ట్ బౌలర్‌గా పేరున్న సిరాజ్.. ఈ మ్యాచ్‌లో మాత్రం దారుణంగా విఫలమయ్యాడనే చెప్పాలి.

సెంచరీకి అతి చేరువలో..14 ఓవర్లలో 6.90 ఎకానమీతో ఏకంగా 96 పరుగులు సమర్పించుకున్నాడు. సెంచరీ పూర్తి చేసుకోవడానికి ఇంకా కేవలం 4 పరుగుల దూరంలోనే ఉన్నాడు. రెండో రోజు ఆటలో అది కూడా పూర్తి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్ ఆరంభంలో టీమిండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ సిరాజ్‌కు షాక్ ఇచ్చాడు. అతను వేసిన ఓ ఓవర్‌లో ఏకంగా 4, 6, 4 బాది భారీగా పరుగులు రాబట్టాడు. అక్కడి నుంచి సిరాజ్ సరైన లయలో కనిపించలేదు. వైభవ్ దెబ్బకు సిరాజ్ మైండ్ బ్లాంక్ అయినట్లు ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే మ్యాచ్ మధ్యలో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్‌ను మాత్రం సిరాజ్ ఇబ్బంది పెట్టాడు. ఓ షార్ప్ బౌన్సర్‌తో ఇషాన్ మతిపోగొట్టాడు. ఆ సమయంలో సిరాజ్, ఇషాన్ మధ్య సరదా సంభాషణ కూడా నడిచింది. మరి ఆట రెండో రోజు అయినా

# క్రెడిట్ కార్డు ఉండి యాక్టివేట్ చేసుకోకపోతే యాన్యువల్ ఫీజు చెల్లించాల్సిందేనా..?




ఇప్పటి పరిస్థితుల్లో క్రెడిట్ కార్డు ప్రతీఒక్కరూ వాడుతున్నారు. ఎవరి చేతుల్లో చూసినా ఈ కార్డు అనేది ఉంటుంది. ఆఫర్లు, డిస్కౌంట్స్, క్యాష్ బ్యాక్, రివార్డ్ పాయింట్స్ కోసం చాలామంది వాడుతూ ఉంటారు. కొంతమంది క్రెడిట్ కార్డు తీసుకున్నా వాడకుండా అలాగే ఉంచుకుంటారు. క్రెడిట్ కార్డు వాడకపోతే ఏమవుతుంది..? వాడకపోయినా యాన్యువల్ ఫీజు చెల్లించాల్సిందేనా..? ఈ విషయాలు ఇప్పుడు చూద్దాం.కొంతమంది క్రెడిట్ కార్డు తీసుకున్న తర్వాత దానిని యాక్టివేట్ చేసుకోరు. అలాగే తమ వద్ద ఉంచుకుంటారు. ఇలా చేయడం వల్ల యాన్యువల్ ఫీజులు చెల్లించారా.. ఇతర కార్డు ఛార్జీలు కూడా కట్ అవుతాయా అనే అనుమానం చాలామందికి ఉంటుంది. కార్డు యాక్టివేట్ చేయకపోతే క్రెడిట్ ఫెసిలిటీ యాక్టివేట్ అవుతుంది. క్రెడిట్ కార్డు వాడకపోయినా క్రెడిట్ యాడ్ అవుతుంది.

కొంతమంది క్రెడిట్ కార్డు తీసుకున్న తర్వాత దానిని యాక్టివేట్ చేసుకోరు. అలాగే తమ వద్ద ఉంచుకుంటారు. ఇలా చేయడం వల్ల యాన్యువల్ ఫీజులు చెల్లించారా.. ఇతర కార్డు ఛార్జీలు కూడా కట్ అవుతాయా అనే అనుమానం చాలామందికి ఉంటుంది. కార్డు యాక్టివేట్ చేయకపోతే క్రెడిట్ ఫెసిలిటీ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి బ్యాంకులు అనుమతి తీసుకోవాలి. అనంతరం కార్డును యాక్టివేట్ చేయాలి. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి ఎలాంటి అనుమతి రాకపోతే కార్డును యాక్టివేట్ చేయరు. యాక్టివేట్ చేయబడ్డ కార్డు, యాక్టివేట్ చేయబడని కార్డు మధ్య అనేక తేడాలు ఉంటాయి. యాక్టివేట్ అయిన తర్వాతనే కార్డుకు క్రెడిట్ ఫెసిలిటీ అందిస్తారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి బ్యాంకులు అనుమతి తీసుకోవాలి. అనంతరం కార్డును యాక్టివేట్ చేయాలి. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి ఎలాంటి అనుమతి రాకపోతే కార్డును యాక్టివేట్ చేయరు. యాక్టివేట్ చేయబడ్డ కార్డు, యాక్టివేట్ చేయబడని కార్డు మధ్య అనేక తేడాలు ఉంటాయి. యాక్టివేట్ అయిన తర్వాతనే కార్డుకు క్రెడిట్ ఫెసిలిటీ అందిస్తారు.క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేసుకున్నప్పుడు మీరు దానిని వాడకపోయినా యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు కార్డును యాక్టివేట్ చేసుకోకపోతే యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సిన పని అనేది ఉండదు. దీని వల్ల నష్టం ఏమీ ఉండదని చెప్పుకోవాలి. కార్డు యాక్టివేట్ చేసుకపోయినా బ్యాంకులు మిమ్మల్ని ఒత్తిడి చేయవు.క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేసుకున్నప్పుడు మీరు దానిని వాడకపోయినా యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు కార్డును యాక్టివేట్ చేసుకోకపోతే యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సిన పని అనేది ఉండదు. దీని వల్ల నష్టం ఏమీ ఉండదని చెప్పుకోవాలి. కార్డు యాక్టివేట్ చేసుకపోయినా బ్యాంకులు మిమ్మల్ని ఒత్తిడి చేయవు.ఒకవేళ మీరు క్రెడిట్ కార్డు కలిగి ఉండి వాడకపోతే ప్రతీ ఏడాది వార్షిక ఫీజు చెల్లించాలి. కొన్ని బ్యాంకులు క్రెడిట్ కార్డు

# 31 ఫోర్లు, సిక్సర్లతో విధ్వంసం.. ఒక్క టెస్టుకు పక్కనబెడితే త్రిపుల్ సెంచరీతో సమాధానం చెప్పాడు




బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో సెప్టెంబర్ 2వ తేదీ నిలిచిపోతుంది. సౌతాఫ్రిక ాలోని పోచెఫ్‌స్ట్రూమ్ మైదానంలో బంగ్లాదేశ్ ఏ జట్టు కెప్టెన్ తౌహీద్ హృదోయ్ చారిత్రాత్మక త్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. విదేశీ గడ్డపై ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ బాదిన తొలి బంగ్లాదేశ్ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరిగిన రంజీ స్థాయి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో రైట్ హ్యాండ్ బ్యాటర్ తౌహీద్ హృదోయ్ క్రీజులో పాతుకుపోయి ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతూ ఏకంగా 450 బంతుల్లో త్రిపుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో 25 ఫోర్లు, 6 భారీ సిక్సర్ల సాయంతో మైదానం నలుమూలలా బాండరీల వర్షం కురిపించాడు. ఒక విదేశీ పర్యటనలో బంగ్లాదేశ్ బ్యాటర్ ఈ స్థాయి స్కోరు సాధించడం క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింద.బంగ్లాదేశ్ ఏ జట్టు మొదట్లోనే తీవ్ర కష్టాల్లో పడింది. ఓపెనర్లు మహముదుల్ హసన్ జోయ్, పర్వేజ్ హుస్సేన్ ఇమాన్, మహమ్మద్ నయీమ్ వికెట్లను త్వరత్వరగా కోల్పోయి జట్టు ఒత్తిడిలో కూరుకుపోయింది. ఆ క్లిష్ట సమయంలో కెప్టెన్ బాధ్యతలను తన భుజాలపై వేసుకున్న తౌహీద్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వికెట్ కీపర్ జాకిర్ అలీతో కలిసి ఐదో వికెట్‌కు 292 బంతుల్లో 151 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. జాకిర్ అలీ 94 పరుగుల వద్ద ఔటై తృప్తిలో సెంచరీ చేజార్చుకున్నా తౌహీద్ మాత్రం ఏకాగ్రత కోల్పోలేదు.

జాకిర్ అలీ అవుటైన తర్వాత ఆల్‌రౌండర్ మహమ్మద్ సైఫుద్దీన్‌తో కలిసి ఆరో వికెట్‌కు ఏకంగా 185 పరుగులు జత చేశాడు. సౌతాఫ్రికా పేసర్ల బౌన్స్, స్వింగ్‌లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఇన్నింగ్స్‌ను కొండంత స్కోరు వైపు నడిపించాడు. గతంలో బంగ్లాదేశ్ నుంచి రకీబుల్ హసన్, తమీమ్ ఇక్బాల్ మాత్రమే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో త్రిశతకాలు సాధించారు. అయితే వారంతా స్వదేశీ పిచ్‌లపైనే ఆ ఘనత సాధించగా, విదేశీ మైదానంలో ఈ అరుదైన రికార్డు నమోదు చేసిన ఏకైక క్రికెటర్‌గా తౌహీద్ నిలిచాడు. సాధారణంగా వన్డేలు, టీ20లలో వేగంగా ఆడే అటాకింగ్ బ్యాటర్‌గా తౌహీద్ హృదోయ్‌కు మంచి గుర్తింపు ఉంది. రెడ్ బాల్ క్రికెట్‌లోనూ తనకు తిరుగులేదని ఈ మ్యాచ్ ద్వారా నిరూపించాడు. కేవలం ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడిన తర్వాతే అతడిని జాతీయ జట్టు యాజమాన్యం పక్కనబెట్టింది. ప్రస్తుతం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో నాలుగు సెంచరీలు పూర్తి చేసుకున్న తౌహీద్, ఈ తొలి త్రిశతకంతో బంగ్లాదేశ్ ప్రధాన టెస్టు జట్టులోకి రావడానికి బలమైన దావా వేసాడు.

# బంగారం, వెండి కొనేవారికి శుభవార్త.. మళ్లీ తగ్గుతున్న ధరలు.. హైదరాబాద్‌తో తులం ఎంతంటే?





బంగారం కొనేవారికి ఇదో గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే గత కొన్ని వారాలుగా బ్రేకుల్లేని బండిలా దూసుకెళ్లిన బంగారం ధరలు రెండు మూడు రోజులుగా వరుసగా తగ్గుముఖం పట్టాయి. ఒకనొక సమయంలో తులం బంగారం ధర రూ.2లక్షలకు చేరుతుందని అందరూ అనుకున్నారు. కానీ అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల పెరుగుదలకు బ్రేకులు పడ్డాయి. దీంతో గత రెండు మూడు రోజులుగా ఈ ఆభరణాల ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. ఈ తగ్గుదలకు ప్రధాన కారణం అమెరికా సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లు పెరగమే అంటున్నారు విశ్లేషకులు.. సాధారణంగా ఈ వడ్డీ రేట్లు పెంచినప్పుడు లేదా యూఎస్ ట్రెజరీ బాండ్ల రాబడులు పెరిగితే పెట్టుబడి దారులు గోల్డ్‌కు బదులుగా వడ్డీనిచ్చే గవర్నమెంట్ బాండ్లలోనే ఎక్కువగా ఇన్వెస్ట్ చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తారు. దీంతో బంగారంపై ఎలాంటి వడ్డీ రాదు. అందుకే గోల్డ్‌పై పెట్టుబడులు తగ్గి ధరలు కూడా దిగివస్తాయి. ఈ తగ్గుదల తర్వాత ప్రస్తుతం అంటే సెప్టెంబర్ 7వ తేదీన సోమవారం హైదరాబాద్ సహా దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో బంగారం, వెడిధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.దేశ వ్యాప్తంగా వివిధ నగరాల్లో బంగారం, వెండి ధరలుదేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,790 వద్ద ట్రేడవుతుండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,890గా కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,54,790 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,41,890గా ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,56,660 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,43,600గా ఉన్నాయి.

విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,56,660 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,43,600గా ఉన్నాయి.

ముంబైలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,56,660 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,43,600గా ఉన్నాయి.

బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,54,790 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,41,890 వద్ద ట్రేడవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,56,660 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,43,600గా ఉన్నాయి.

దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,940గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,42,040 వద్ద కొనసాగుతోంది

దేశ వ్యాప్తంగా వెండి ధరలుహైదరాబాద్, చెన్నై నగరాల్లో కేజీ వెండి ధర రూ.2,54,800 వద్ద

# ఈషాన్ కిషన్ విధ్వంసకర సెంచరీ..



చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా ప్రారంభమైన దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరులో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఈషాన్ కిషన్ అద్భుతమైన బ్యాటింగ్‌తో అలరించాడు. జట్టును ముందుండి నడిపిస్తూ సౌత్ జోన్ బౌలర్లను నలువైపులా అటాక్ చేశాడు. కేవలం 122 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకోవడమే కాకుండా, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో తన పదో సెంచరీని నమోదు చేసుకున్నాడు. మొదటి రోజు ఆట పూర్తయ్యే సమయానికి ఈషాన్ 135 బంతుల్లో 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో 111 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

ఈషాన్ కిషన్ సెంచరీ పూర్తయిన వెంటనే అతడి రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, ప్రముఖ మోడల్ అదితి హుండియా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. ఈషాన్ మైదానంలో సెంచరీ సంబరాలు చేసుకుంటున్న ఫోటోను షేర్ చేస్తూ, “ఒక అద్భుతమైన సెంచరీ.. ఇది నువ్వు నీ కష్టంతో సంపాదించుకున్నది” అని రాసుకొచ్చింది. అతడి టాలెంటును ప్రశంసిస్తూ అదితి పెట్టిన ఈ చిన్న పోస్ట్ సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అయింది. నెటిజన్లు, క్రికెట్ అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్లు పెడుతున్నారు.మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ జట్టు 4 వికెట్ల నష్టానికి 385 పరుగుల భారీ స్కోరు సాధించి స్ట్రాంగ్ పొజిషన్లో నిలిచింది. ఈషాన్ కిషన్‌తో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్ర కూడా అద్భుతంగా రాణించాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు ఏకంగా 160 బంతుల్లో 144 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించారు. కుశాగ్ర 75 బంతుల్లో 4 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో 63 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు.మహ్మద్ సిరాజ్, తిలక్ వర్మ నేతృత్వంలోని సౌత్ జోన్ బౌలింగ్ విభాగం ఈస్ట్ జోన్ బ్యాటర్ల విరుచుకుపడుతున్న తీరుకు అడ్డుకట్ట వేయలేకపోయింది. సిరాజ్ ఏకంగా ఓవర్‌కు ఎనిమిది పరుగులకు పైగా సమర్పించుకుని నిరాశపరిచాడు. ఈస్ట్ జోన్ ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్, వైభవ్ సూర్యవంశీ కూడా మంచి ఆరంభాన్ని ఇవ్వడం వల్ల ఆ జట్టు సునాయాసంగా భారీ స్కోరు వైపు

# పీఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్.. ఇకపై రూ.25 వేలు.. త్వరలో నిర్ణయం..!





దేశంలో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేసేవారికి ఊరట కలిగించేలా కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్ణయానికి శ్రీకారం చుడుతోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్) పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు పీఎఫ్ కనీస శాలరీ లిమిట్ రూ.15 వేలు మాత్రమే ఉంది. దీంతో రూ.15 వేలు శాలరీ ఉన్నవారు ఖచ్చితంగా పీఎఫ్‌లో చేరాల్సి ఉంటుంది. ఆ పైన వేతనం పొందేవారు స్వచ్ఛంధంగా ఇందులో చేరవచ్చు. యజమాని, ఉద్యోగి అంగీకారంతో పీఎఫ్ పరిధిలో చేరవచ్చు. దీంతో అధిక జీతం పొందేవారు పీఎఫ్ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. దీంతో పీఎఫ్ వేతన పరిమితిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తుండగా.. ఇప్పుడు కేంద్రం ఎట్టకేలకు దిగొచ్చింది.

రూ.25 వేలకు వేతన పరిమితి పెంపు..!

పీఎఫ్ శాలరీ లిమిట్‌ను రూ.25 వేలకు పెంచేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర ఆర్థికశాఖ ఈ ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచనుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన తర్వాత కొత్త వేతన పరిమితి అమల్లోకి వస్తుంది. వేతన పరిమితి పెంచడం వల్ల చాలామంది ఉద్యోగులు పెన్షన్ పరిధిలోకి రానున్నారు. రిటైర్మెంట్ తర్వాత ప్రతీనెలా పెన్షన్ ప్రయోజనాలు అందుకోనున్నారు. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుత వేతన పరిమితి రూ.15 వేలుగా ఉండటంతో.. 12 శాతం చొప్పున లెక్కిస్తే రూ.1800 కట్ అవుతుంది. దీని ప్రకారం పెన్షన్ చెల్లింపులు లెక్కిస్తారు. పెన్షన్ = (సగటు జీతం ఇ సర్వీసు కాలం)/70 ప్రాతిపదికన పెన్షన్ లెక్కిస్తారు.10 ఏళ్ల సర్వీసుకు ఎంత పెన్షన్ వస్తుంది..

ఒక వ్యక్తి 10 ఏళ్లు ఉద్యోగం చేస్తే ప్రస్తుతం ఉన్న రూ.15 వేల వేతన పరిమితి ప్రకారం రూ.2,143 పెన్షన్ వస్తుంది. అదే రూ.25 వేలకు పెంచితే రూ.3,571కి పెరుగుతుంది. ఇక 20 ఏళ్లు ఉద్యోగం చేసినవారికి ప్రస్తుతం రూ.4,714 అందుతుంది. రూ.25 వేలకు పెరిగే రూ.7,857కు పెన్షన్ అమౌంట్ పెరుగుతుంది. ఇక 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి ప్రస్తుత రూ.15 వేల లిమిట్ ప్రకారం రూ.6,857 అందుతుంది. రూ.25 వేలకు పెరిగితే రూ.11,429కి పెరుగుతుంది. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ అమౌంట్ కూడా పెరగనుంది. దీని వల్ల రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ ప్రతీ నెలా అధిక మొత్తంలో పొందవచ్చు. అయితే ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని రూ.5 వేలకు పెంచాలనే డిమాండ్లు ఉద్యోగాల సంఘాల




## ఫౌజీ మళ్లీ వాయిదా పడనుందా


2026 ప్రథమార్థంలో టాలీవుడ్?లో చిరంజీవి 'మన శంకరవరప్రసాద్? గారు', రామ్?చరణ్ 'పెద్ది' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాయి. వీటితో పాటు నవీన్ పోలిశెట్టి 'అనగనగ ఒక రాజు', సమంత 'మా ఇంటి బంగారం' సినిమాలైతే అంచనాలకు మించి విజయం సాధించాయి. ఇక ద్వితీయార్థంలోనూ ఆ జోరు కొనసాగింది. అఖిల్ 'లెనిన్'తో ఈ జోరు ప్రారంభమై రవితేజ 'ఇరుముడి', 'కొరియన్ కనకరాజు'తో కొనసాగుతోంది. దీంతో ఈ ఏడాదిలో మున్ముందు రానున్న సినిమాలపై కూడా ఆడియెన్స్?తోపాటు ఇండస్ట్రీ వర్గాలోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో రెండు పాన్ఇండియా చిత్రాల రిలీజ్?లు వాయిదా పడనున్నాయంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ఫౌజీ వాయిదానా?యావత్ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'ఫౌజీ'. పాన్ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ఈ సినిమాకు డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 3న రిలీజ్ అవుతుందని మేకర్స్ ఇప్పటికే అఫీషియల్?గా అనౌన్స్ చేశారు. ఇటీవల ఓ కార్యక్రమానికి హాజరైన నిర్మాత రవిశంకర్ డిసెంబర్ 2 నైట్? ప్రీమియర్స్?తోనే ఫౌజీ సందడి ఉంటుందని రెబల్ ఫ్యాన్స్?లో జోష్ నింపారు. కానీ ఈ రిలీజ్ డేట్? మారే ఛాన్స్ ఉందంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వస్తున్నాయి. ఎందుకంటే?లెగసీ ప్లాన్?తోనే వస్తుందా?

యంగ్? హీరో విశ్వక్?సేన్ తన లేటెస్ట్ మూవీ రిలీడ్ డేట్ అనౌన్స్ చేయడంతో ఫౌజీ వాయిదా పుకార్లు షురూ అయ్యాయి. విశ్వక్ కొత్త సినిమా 'లెగసీ' డిసెంబర్ 4న రిలీజ్ కానున్నట్లు మేకర్స్ శనివారం అఫీషియల్?గా అనౌన్స్ చేశారు. అయితే అంతకంటే ఒకరోజు ముందే ఫౌజీ రిలీజ్ ఉంటుందని ఇప్పటికే అనౌన్స్?మెంట్ వచ్చేసినా, లెగసీ మేకర్స్ డిసెంబర్ 04ను ఎంపిక చేసుకోవడంపై కొత్త అనుమానాలు క్రియేట్ అవుతున్నాయి. దీంతో ఫౌజీ పోస్ట్?పోన్?పై ఇంటర్నల్?గా చర్చలు జరిగి ఉంటాయని, అందుకే డిసెంబర్ తొలి వారానికి లెగసీ రెడీ అవుతుందేమోనని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరి ప్రచారం జరుగుతున్నట్లు ఫౌజీ వాయిదా పడుతుందా? లేదా రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీ పడతాయా? అనేది వేచి చూడాలి.ప్యారడైజ్ మళ్లీ వాయిదా కానుందా!

మరోవైపు నాని 'ప్యారడైజ్' కూడా పోస్ట్?పోన్ కానుందంటూ ప్రచారం ఊపందుకుంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం మూడోసారి కూడా పోస్ట్?పోన్ అవ్వడం పక్కా అని తెలుస్తోంది. వీఎఫ్?ఎక్స్ పనులు ఇంకా పూర్తి కాకపోవడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. క్లైమాక్స్?లో సీజీ సీన్స్ ఉన్నాయట! ఈ పనులు ఆలస్యం అవుతున్నాయని సమాచారం. అయితే ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతి అందించాలని ప్యారడైజ్ మేకర్స్ భావిస్తున్నారు. అందుకే ఔట్?పుట్? విషయంలో కాంప్రమైజ్ అవ్వడం లేదు. ఈ క్లైమాక్స్ సీజీ వర్క్ కోసం ప్రొడ్యూసర్ అదనంగా బడ్జెట్? కేటాయించినట్లు టాక్

## 'లవ్ లేదా కెరీర్' అనుపమ రియాక్షన్ ఇదే!

లవ్, బ్రేకప్ విషయాలతో ఇటీవల వార్తల్లో నిలిచిన హీరోయిన్ అనుపమ తాజాగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. తన ఇన్?స్టాగ్రామ్?లో 'ఆస్క్ మీ ఎనీథింగ్' పేరిట ఫ్యాన్స్?తో చిట్?చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్?చాట్?లో అడిగిన క్వశ్చన్స్?కు వరుసగా అనుపమ ఆన్సర్స్ ఇచ్చారు. ఇందులో లవ్, కెరీర్, సినిమాలు, హెయిర్? స్టైల్ వంటి తదితర విషయాలపై అనుపమ ఆసక్తికరంగా తనదైన శైలిలో బదులిచ్చారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్?గా మారాయి.ఓ అమ్మాయికి ప్రేమ, కెరీర్? అని రెండు ప్రశ్నలు ఎదురైతే ఏది ఎంచుకోవాలని అడిగిన ప్రశ్నకు అనుపమ మాట్లాడుతూ 'అది నిజమైన ప్రేమ అయితే మీరు ఎప్పటికీ ఎంచుకోవాల్సిన అవసరం ఉండదు. ఎందుకంటే ఆ లవ్?లో నిజాయతీ ఉంటే అది మీకు ఎంచుకోకుండా దక్కుతుంది' అని అనుపమ సమాధానమిచ్చారు. అంతేకాకుండా దీనికి హార్ట్ సింబల్?తో పాటు నవ్వుతున్న ఎమోజీని జతచేశారు.అదే విధంగా అనుపమ తాను ప్రస్తుతం చేస్తున్న సినిమాల గురించి వెల్లడించారు. తొలుత తన ప్రాజెక్ట్స్ గురించి చెప్పలేనని అంటూనే తెలియజేయడం విశేషం. తెలుగులో 'క్రేజీ కల్యాణం', 'భోగి', తమిళంలో 3, మలయాళంలో 3, హిందీలో 1 సినిమా చేస్తున్నట్లు ఆమె వివరించారు. దీంతో వరుస సినిమాలతో అనుపమ బిజీగా ఉన్నారన్న మాట! అదే విధంగా ప్రస్తుతం మీరు ఎక్కడున్నారని అడిగిన క్వశ్చన్?కు హైదరాబాద్?లో ఉన్నానని అనుపమ పరమేశ్వరన్ సమాధానమిచ్చారు.కర్లీ హెయిర్?పై ప్రస్తావనఇక తన కర్లీ హెయిర్ పెరుగుదలకు ఏం చేస్తారు?? అని అడిగిన ప్రశ్నకు అనుపమ స్పందిస్తూ ' కర్లీ హెయిర్? గ్రోత్?కు సంబంధించి యూట్యూబ్, ఇన్?స్టాగ్రామ్?లో వివరాలను వెతికి చూసి తెలుసుకోండి' అని సూచించారు. అంతేకాకుండా 'మీరు ఇంత ధైర్యంగా ఎలా ఉంటారు? అనే క్వశ్చన్?కు అనుపమ స్పందిస్తూ 'నేను నిజాన్ని నమ్ముతాను, అదే నా ధైర్యం' అని తన స్టైల్?లో ఆన్సర్ ఇచ్చారు. వీటితోపాటు తన చిన్నఇక తన కర్లీ హెయిర్ పెరుగుదలకు ఏం చేస్తారు?? అని అడిగిన ప్రశ్నకు అనుపమ స్పందిస్తూ ' కర్లీ హెయిర్? గ్రోత్?కు సంబంధించి యూట్యూబ్, ఇన్?స్టాగ్రామ్?లో వివరాలను వెతికి చూసి తెలుసుకోండి' అని సూచించారు. అంతేకాకుండా 'మీరు ఇంత ధైర్యంగా ఎలా ఉంటారు? నాటి ఫొటో గురించి ఓ అభిమాని అడిగారు. దీంతో ఏఐ క్రియేషన్ ద్వారా చిన్నారిగా ఉన్న తనను తానే ఎత్తుకున్నట్లుగా ఉన్న ఫొటోను అనుపమ వారితో షేర్ చేసుకున్నారు. ఆ ఫొటోకు 'ఇదే నన్ను ముందుకు నడిపిస్తుంది' అనే క్యాప్షన్?ను సైతం రాసుకొచ్చారు. ఇలా మొత్తం మీద అనుపమ తన వ్యక్తిగత విషయాలతో పాటు ప్రొఫెషనల్ విషయాలను కూడా ఈ చిట్?చాట్ ద్వారా ఫ్యాన్స్?తో షేర్ చేసుకోవడం విశేషం.



## బిగ్‌బాస్ 10లోకి అడుగు పెట్టిన అందాల యాంకరమ్మ..



ఎట్టకేలకు స్టార్ యాంకర్ వర్షిణీ సౌందరరాజన్ బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇక్కడ ఎట్టకేలకు అనే పదం ఎందుకు వాడుతున్నామంటే.. గతంలో పలు సీజన్లు మొదలయ్యే టైంలో ఈ యాంకరమ్మ పేరు తెగ వినిపించేది. కానీ ఏం జరిగిందో తెలియదు కానీ చివరలో కంటెస్టెంట్ల జాబితాలో ముద్దుగుమ్మ పేరు అసలు ఉండేది కాదు. అయితే ఇప్పుడు ఎట్టకేలకు 10వ సీజన్‌లో కంటెస్టెంట్‌గా హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చిందీ అందాల యాంకరమ్మ. ' బి గ్ బాస్ అనేది చాలా పెద్ద ఫ్లాట్‌ఫాం అని. నేను ఇక్కడ ఫిట్ అవుతానని అనుకోలేదు. ఈ విషయమై రోజు రాత్రి నిద్రపోయే ముందు తనని తాను ప్రశ్నించుకునేదాన్ని. ఆ తర్వాతే ఈసారి కచ్చితంగా బిగ్ బాస్ లోకి వెళ్లాలని అనుకున్నాను' అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది వర్షిణీ. క ఇక ఈ యాంకరమ్మ బ్యాక్ గ్రౌండ్ విషయానికి వస్తే.. హైదరాబాద్‌లో స్థిరపడిన ఓ తమిళ కుటుంబంలో పుట్టింది. బుల్లితెరకు రాకముందే వెండితెరపై కనిపించింది. ప్రముఖ దర్శకుడు ప్రవీణ్ సత్తారు తీసిన 'చందమామ కథలు' సినిమాతో నటిగా కెరీర్ మొదలుపెట్టింది వర్షిణీ. దీని తర్వాత లవర్స్, నన్ను దోచుకుందువటే, జోడీ, మళ్లీ మొదలైంది, శాకుంతలం, ఏనుగు తొండన ఘటికాచలం తదితర సినిమాల్లో నటించింది. అలాగే 'పెళ్లి గోల' అనే వెబ్ సిరీస్‌లోనూ మెయిన్ లీడ్ చేసింది.ఇక బుల్లితెరపై యాంకర్ గానూ, హోస్ట్ గానూ సత్తా చాటింది వర్షిణీ. ఢీ, పటాస్ 2, కామెడీ స్టార్స్, సిక్స్ సెన్త్ సీజన్ 4, భలే ఛాన్సులే, జబర్దస్త్, అలీతో సరదాగా షోల్లోనూ సందడి చేసింది. కాగా సినిమాలు, టీవీ షోలతో పాటు ఇతర విషయాలతోనూ వార్తల్లో నిలిచింది వర్షిణీ. ముఖ్యంగా టీమిండియా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌తో ప్రేమాయణం నడిపిందని రూమర్స్ కూడా వినిపించాయి. అలాగే ఒక టీవీ షో డైరెక్టర్‌తోనూ ప్రేమలో ఉందని ప్రచారం జరిగింది. అయితే అవన్నీ పుకార్లే అని తేలిపోయాయి. కాగా ప్రస్తుతం అటు సినిమాలు, ఇటు టీవీ షోలేం చేయట్లేదు వర్షిణీ. ఈ క్రమంలోనే బిగ్‌బాస్‌లో అడుగుపెట్టిన ఆమె ఇక్కడ సత్తా చాటి మళ్లీ కెరీర్ లో బౌన్స్ బ్యాక్ అవ్వాలని ఆశిస్తోంది.

## హీరోగా ఎంట్రీ ఇవ్వనున్న నందమూరి మోక్షజ్ఞ తేజ.. మెగాస్టార్ డైరెక్టర్‌తో మూవీ



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ తేజ తెలుగు చిత్రసీమలో తన తొలి అడుగు వేయడానికి సిద్ధమయ్యారు. మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న డెబ్యూ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నందమూరి కుటుంబానికి, అభిమానులకు ఇది మరో గొప్ప అధ్యాయానికి నాంది పలకనుంది. తన డెబ్యూ కోసం సరైన కథను ఎంచుకునేందుకు మోక్షజ్ఞ కావాల్సిన సమయం తీసుకున్నారు. పలు కథలను విన్న తర్వాత తనకు నచ్చిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' చేస్తున్న దర్శకుడు వశిష్ఠ ఈ కథను సిద్ధం చేశారు.ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందులోనూ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనుండటంతో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. చిత్ర బృందం బాలకృష్ణ, మోక్షజ్ఞలను కలుసుకుని, యంగ్ లయన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొన్ని స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ స్టిల్స్ మోక్షజ్ఞ స్టైలిష్‌గా, ఫిట్‌గా, చాలా హ్యాండ్సమ్ కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు మోక్షజ్ఞ ఇప్పటికే ఇంటెన్స్ గా ప్రిపేర్ అయ్యారు. కమర్షియల్ హీరోకు అన్ని అంశాల్లో శిక్షణ

## ఇన్‌స్టా రీల్స్‌తో ఫేమస్.. ఇప్పుడు బిగ్‌బాస్ 10లోకి



బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 గ్రాండ్ లాంఛ్ అట్టహాసంగా జరుగుతోంది. హోస్ట్ నాగార్జున తన దైన పంచ్ డైలాగులతో షోను రక్తికట్టిస్తున్నారు. అదే సమయంలో హౌస్ లోకి వచ్చిన కంటెస్టెంట్స్ కు మొదటి రోజే టాస్క్ లు ఇస్తూ వారిలోని ట్యాలెంట్, ఓపికను పరీక్షిస్తున్నాడు. కాగా ఇప్పటివరకు అగ్ని పరీక్ష సీజన్ నుంచి ఇద్దరు మెయిన్ కంటెస్టెంట్ గా హౌస్ లోకి అడుగు పెట్టారు. సింగర్ కమ్ రైతు బిడ్డ ఝూన్సీతో పాటు అప్ కమింగ్ ఆర్టిస్ట్ అమన్ మసూద్ బిగ్ బాస్ 10లోకి ఎంట్రీ ఇచ్చారు. ఇప్పుడు ఇదే అగ్ని పరీక్ష సీజన్ 2 లోనే సత్తా చాటిన తెలుగమ్మాయి షాలినీ పటేల్ బిగ్ బాస్ తెలుగు 10 ఎనిమిదో కంటెస్టెంట్ గా హౌస్ లోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా షాలినీ ఎంపికపై కాస్త డ్రామా జరిగింది. బి గ్ బాస్ అనేది చాలా పెద్ద ఫ్లాట్‌ఫాం అని. నేను ఇక్కడ ఫిట్ అవుతానని అనుకోలేదు. ఈ విషయమై రోజు రాత్రి నిద్రపోయే ముందు తనని తాను ప్రశ్నించుకునేదాన్ని. ఆ తర్వాతే ఈసారి కచ్చితంగా బిగ్ బాస్ లోకి వెళ్లాలని అనుకున్నాను' అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది వర్షిణీ. క ఇక ఈ యాంకరమ్మ బ్యాక్ గ్రౌండ్ విషయానికి వస్తే.. హైదరాబాద్‌లో స్థిరపడిన ఓ తమిళ కుటుంబంలో పుట్టింది. బుల్లితెరకు రాకముందే వెండితెరపై కనిపించింది. ప్రముఖ దర్శకుడు ప్రవీణ్ సత్తారు తీసిన 'చందమామ కథలు' సినిమాతో నటిగా కెరీర్ మొదలుపెట్టింది వర్షిణీ. దీని తర్వాత లవర్స్, ఇక బుల్లితెరపై యాంకర్ గానూ, హోస్ట్ గానూ సత్తా చాటింది వర్షిణీ. ఢీ, పటాస్ 2, కామెడీ స్టార్స్, సిక్స్ సెన్త్ సీజన్ 4, భలే ఛాన్సులే, జబర్దస్త్, అలీతో సరదాగా షోల్లోనూ సందడి చేసింది. కాగా సినిమాలు, టీవీ షోలతో పాటు ఇతర విషయాలతోనూ వార్తల్లో నిలిచింది వర్షిణీ. ముఖ్యంగా టీమిండియా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌తో ప్రేమాయణం నడిపిందని రూమర్స్ కూడా వినిపించాయి. అలాగే ఒక టీవీ షో డైరెక్టర్‌తోనూ ప్రేమలో ఉందనినన్ను దోచుకుందువటే, జోడీ, మళ్లీ మొదలైంది, శాకుంత అగ్నిపరీక్ష లో ఫైనల్ అయిన వాళ్లలో ఎవరో ఒకర్ని ఎనిమిదవ కంటెస్టెంట్ గా సెలెక్ట్ చేయమని నవదీప్ కి ఛాన్స్ ఇచ్చారు. నవదీప్ అనూహ్యంగా షాలినీ పటేల్ ని సెలెక్ట్ చేసారు. దీంతో బిగ్ బాస్ లోకి గ్రాండ్ గా ఎంట్రీ ఇచ్చింది షాలినీ పటేల్.ఇక షాలినీ పటేల్ బ్యాక్ గ్రౌండ్ విషయానికి వస్తే.. ఆస్ట్రేలియాలో ఉండే తెలుగమ్మాయి. సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా గ్రామ్ రీల్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ' బిగ్ బాస్ గేమ్‌లో స్ట్రాటజీతో ఆడతాను. సాధారణంగా నేను చాలా ఎక్కువ మాట్లాడుతుంటాను. నేనేంటో బిగ్ బాస్ హౌస్‌లో మీరు కూడా చూస్తారు' అని ధీమా వ్యక్తం చేసింది షాలినీ పటేల్. మరి అగ్ని పరీక్షలో సత్తా చాటిన ఈ బ్యూటీ సెలబ్రిటీ కంటెస్టెంట్లను ఎదుర్కొని హౌస్ లో ఎలా నిలుస్తుందో చూడాలి.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.